# హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు!



జిల్లా జడ్జీల కోటాలో పదోన్నతి
సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు
30కి చేరనున్న న్యాయమూర్తుల సంఖ్య

› 5

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

## స్మృతి, ప్రతీక శతక గర్జన



మహిళా క్రికెట్‌లో రికార్డుల మోత
ఐర్లాండ్‌పై 304 పరుగుల తేడాతో భారీ విజయం

› 9

గురువారం THURSDAY 16.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 221 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

గురువారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-02. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: తదియ తెల్లవారుజామున 4-07 వరకు. నక్షత్రం: ఆశ్లేష ఉదయం 11-16 వరకు, తదుపరి మఖ. వర్జ్యం: రాత్రి 12-00 నుంచి రాత్రి 1-42 వరకు. రాహుకాలం: పగలు 1-49 నుంచి పగలు 3-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-34 నుంచి ఉదయం 11-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-02 నుంచి పగలు 3-47 వరకు. అమృతకాలం: ఉదయం 9-37 నుంచి ఉదయం 11-16 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# మరో పోతిరెడ్డిపాడు.. బనకచర్ల!

**1** మొదటి దశలో పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువపై ఏర్పాటు చేసిన తాడిపూడి లిఫ్ట్ ప్రధాన కాలువ ద్వారా జలాలను 175 కిలోమీటర్ల దూరంలోని ప్రకాశం బరాజ్‌కు తరలిస్తారు.

**2** రెండో దశలో అక్కడి నుంచి జలాలను ఆరు దశల్లో లిఫ్ట్ చేస్తారు. 84వ కిలోమీటరు వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తారు.

**3** మూడోదశలో బొల్లపల్లి నుంచి 110 కిలోమీటర్ల కాలువ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ దిగువన ఉన్న బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి జలాలను (పెన్నాబేసిన్‌కు) తరలిస్తారు.

గోదావరి నుంచి మళ్లించే జలాలు: 200 టీఎంసీలు | అంచనా వ్యయం : రూ.80 వేల కోట్లు



● పోలవరం

ప్రస్తుతం బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు విభిన్నంగా ఏపీ ప్రభుత్వం జీబీ లింక్‌ను ప్రతిపాదించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదేమంటే ప్రతి సంవత్సరం సగటున దాదాపు 3,000 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తున్నదని, ఈ ఏడాది కూడా 4 వేల టీఎంసీలకు పైగా గోదావరి జలాలు సముద్రంలోకి వదిలారని ఏపీ అంటున్నది. అందులో కేవలం 200 టీఎంసీలనే తాము మళ్లించుకుంటామని చెప్తున్నది. వరద జలాల ఊసేలేనప్పుడు గంపగుత్తగా నీళ్లు ఎలా తరలిస్తారని నీటి రంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

# వరద మాటున గారడీ

నీటి కుట్రలు..మళ్లీ మొదలు

# ఏపీ జల దోపిడీ

ఇసుంట రమ్మంటే ఇల్లంతా నాదేనంటరు! ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు ఇలాంటి అనుభవం కొత్తేమీ కాదు. ముఖ్యంగా నదీజలాల విషయంలో నాటి ఉమ్మడి ఏపీలోని దశాబ్దాల కాంగ్రెస్-టీడీపీ ప్రభుత్వాల హయాంలోనైనా! నేటి తెలంగాణలోని రేవంత్ పాలనలోనైనా!! పేరుకు ఒక ప్రాజెక్టు... చిన్న కాల్వ... ఆపై దాని విస్తరణ పేరిట ఇతర బేసిన్లలోని ఆయకట్టుకు వందలాది టీఎంసీలు తరలించే ప్రణాళిక. అప్పుడు చెన్నైకి తాగునీటి సరఫరా పేరిట మొదలుపెట్టిన తెలుగుగంగ కోరలు చాచి ఇప్పుడు పోతిరెడ్డిపాడు-రాయలసీమ లిఫ్టు రూపంలో కృష్ణమ్మను చెరపట్టింది. సరిగ్గా అదే కోణంలో తాజాగా గోదారమ్మ వంతు.

పోలవరం పేరిట గోదావరిజలాల తరలింపును చేపట్టిన ఆంధ్రప్రదేశ్.. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం కృష్ణాజలాల్లో మనకు రావాల్సిన వాటాను ఇప్పటిదాకా ఇవ్వడం లేదు. పైగా ఏపీ సీఎం చంద్రబాబు గోదావరి-కృష్ణా అనుసంధానం పేరిట తెరపైకి తెచ్చిన బనకచర్ల ప్రాజెక్టుతో గోదారమ్మను చెరబట్టేందుకు కుట్రలు రచిస్తున్నారు. చెప్పేది ఒకటి చేసేది మరోటి అన్నట్టు ప్రకటించిన దానికంటే రెండుమూడింతల పెద్దవైన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. సామర్థ్యానికి మించి కాలువలు కడతారు. ఇక అక్రమాలకు 'గేట్లు' ఎత్తి అమాంతంగా ఉన్నవి మొత్తం మింగేస్తారు. ఇలా తెలంగాణ ప్రాంతంపై నాటి ఉమ్మడి వలసాంధ్ర పాలకులు చేసిన నీటి కుట్రలు అన్నీఇన్నీ కావు!

60 ఏండ్ల పాలనలో ఉమ్మడి పాలకులు చేసిన జల కుట్రలు.. కొల్లగొట్టిన నదీ జలాల గురించి చెప్పాలంటే ఒక్కరోజులో ఒడిశే ముచ్చట కాదు! ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోతిరెడ్డిపాడు పేరిట కృష్ణా జలాలను చెరబడితే.. ఇప్పుడు అదేతరహాలో గోదావరి -బనకచర్ల లింక్ పేరిట గోదావరినీ చెరబట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు మరో వంచనకు తెరలేపారు. కేంద్ర సర్కారు దన్నుతో వేగంగా అడుగులు వేస్తున్నారు. నాటి నుంచి నేటి దాకా అడ్డూ అదుపూ లేని ఏపీ నీటి దోపిడీపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనాలు నేటి నుంచి..



● పోతిరెడ్డిపాడు



● బనకచర్ల

## లింక్ ప్రాజెక్టుతో గోదావరికి చెర

- మళ్లీ మొదలైన పొరుగు రాష్ట్రం నీటి కుట్రలు
- గోదావరి వృథా జలాల మళ్లింపు అంటూనే మొత్తం నదినే చెరబట్టే కుతంత్రాలకు రచన
- నాడు కృష్ణా.. నేడు గోదావరి జలాలకు ఎసరు
- అప్పుడు వైఎస్.. ఇప్పుడు బాబు.. అదే తీరు
- పోతిరెడ్డిపాడుతో ఇప్పటికే కృష్ణమ్మ విలవిల
- 'అవార్డు'కు విరుద్ధంగా దొడ్డిదారి ప్రణాళికలు
- మళ్లింపు జలాల్లో రాష్ట్రాల వాటా ఊసేలేదు
- ఏపీ నిర్ణయంపై నీటిరంగ నిపుణుల ఆందోళన
- గోదావరిలో వరద జలాల ఊసే లేనప్పుడు గంపగుత్తగా ఎలా తరలిస్తారంటూ ప్రశ్నలు

› 3



గద్వాల జిల్లా శాంతినగర్‌లో సాగునీటి కోసం ఆందోళన చేస్తున్న రైతులు

## సాగునీరివ్వండి మహాప్రభో

- కనుమ రోజు రోడ్డెక్కిన రైతు.. గద్వాలలో రాస్తారోకో
- వడ్డేపల్లి, రాజోలి మండలాల్లో ఎండుతున్న వందల ఎకరాలు
- ఆర్డీఎస్ నుంచి నీళ్లిచ్చి పంటలను కాపాడాలని వేడుకోలు

› 5

గోదావరి సబ్ బేసిన్ల వారీగా నీటి లభ్యత శాతాల్లో..

| జీ1 అప్పర్ గోదావరి | జీ2 ప్రవర | జీ3 పూర్ణ | జీ4 మంజీరా | జీ5 మధ్య గోదావరి | జీ6 మానేరు | జీ7 పెన్‌గంగ | జీ8 వార్ధా | జీ9 ప్రాణహిత | జీ10 లోయర్ గోదావరి | జీ11 ఇంద్రావతి | జీ12 శబరి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 7.90 | 1.10 | 1.89 | 4.3 | 5.90 | 1.38 | 4.21 | 5.27 | 25.96 | 7.19 | 22.93 | 12.24 |

# రేషన్‌కు పరేషాన్

## పూర్తికాని కులగణనతో కొత్త కార్డుకు లింకు



- ప్రభుత్వ ప్రకటనపై విమర్శల వెల్లువ
- పూర్తయిన సర్వే 70 నుంచి 80 శాతమే
- సర్వే డాటా నేటికీ వెల్లడించని సర్కార్
- దానితో లింక్ పెట్టడమంటే కోతలకేనా?

హైదరాబాద్, జనవరి 15 (నమస్తే తెలంగాణ): కులగణన సర్వేతో కొత్త రేషన్‌కార్డుల జారీకి ప్రభుత్వం లింక్ పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్‌కార్డుల జారీలో కొర్రీలు, కోతలు పెట్టేందుకే ప్రభుత్వం ఈ పని చేసిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కులగణన సర్వే వివరాల ఆధారంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం రెండు రోజుల క్రితం విధివిధానాలు జారీ చేసింది. ప్రభుత్వ తీరుపై ప్రజలు, రాజకీయవర్గాల్లో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్‌కార్డులకు దరఖాస్తు విధానం తీసేయడం, కులగణన వివరాలకు లింక్ పెట్టడం అనుమానాలకు తావిస్తున్నది. ప్రభుత్వానికి రేషన్‌కార్డులు ఇచ్చే ఉద్దేశం ఉందా అని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కులగణన పూర్తి కాలేదని ప్రభుత్వమే చెబుతున్నది. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కులగణన 96 శాతం పూర్తయిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవ లెక్కల ప్రకారం 70-80 శాతమే సర్వే పూర్తయినట్టు తెలుస్తున్నది. పూర్తి కాని సర్వేతో రేషన్‌కార్డులకు లింక్ పెట్టడమేంటని, దాని ఆధారంగా లబ్ధిదారులను ఎలా గుర్తిస్తారని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కులగణన సర్వే అస్తవ్యస్తంగా సాగిందని, › 2వ పేజీలో



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే సంజయ్, బీఆర్‌ఎస్ నేతలు లలితారెడ్డి, కల్యాణ్‌రావు

# రేవంత్‌పైనే పీడీ యాక్ట్ పెట్టాలి

- పార్టీ మారినోళ్లను రాళ్లతో కొట్టమన్న సీఎం
- అడుగడుగునా నిలదీయాలని ఆయనే చెప్పిండు
- అందుకే పార్టీ మారిన సంజయ్‌ను ప్రశ్నించా
- దాడులు చేసేది మీరు.. నిందలు మాపైనా?
- మా నుంచీ ప్రతిదాడులు తప్పవు.. జాగ్రత్త!
- క్రిమినల్ కేసుల్లో నంబర్‌వన్ సీఎం రేవంత్
- కేసీఆర్ పేరు చెప్పుకొనే సంజయ్ గెలిచాడు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 15 (నమస్తే తెలంగాణ): పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలని, ఎక్కడికక్కడ నిలదీయాలని గతంలో రేవంత్ చెప్పారని అందుకే తాను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను నిలదీశానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి › 2వ పేజీలో

**కౌశిక్‌రెడ్డికి మరోసారి నోటీసులు**
**నేడు విచారణకు రావాలన్న పోలీసులు**

› 2

## కేజ్రీవాల్ విచారణపై ఈడీకి అనుమతి

ఎన్నికల ముంగిట కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

› 6



మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

› 2

## బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

రేవంత్‌రెడ్డి సొంత ఇలాకాలో చేరికలు.. పార్టీలోకి ఆహ్వానించిన పట్నం

## 111 మంది రైతుల నిరాహార దీక్ష

రైతు నేత డల్లేవాల్‌కు సంఘీభావం › 6



# పెట్టుబడులు వచ్చేనా?

- నిరుడు కుదిరిన ఒప్పందాల్లో కార్యరూపం దాల్చినవి సున్నా
- ఉన్న కంపెనీలే విస్తరణ బాట.. కొత్త కంపెనీ ఒక్కటీ రాలేదు
- దావోస్ టూర్ ఫలితాలపై పరిశ్రమ వర్గాల పెదవి విరుపు
- త్వరలో రెండోసారి దావోస్‌కు సీఎం రేవంత్ బృందం

హైదరాబాద్, జనవరి 15(నమస్తే తెలంగాణ): ప్రపంచ వాణిజ్య వేదిక (డబ్ల్యూఈఎఫ్)-2025 వార్షిక సదస్సు సందర్భంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. గత ఏడాది కన్నా ఎక్కువ పెట్టుబడులు సాధించేందుకు కృషి చేస్తున్నది. వాస్తవానికి గత సంవత్సరం భారీగా పెట్టుబడి ఒప్పందాలు జరిగినా, వచ్చిన కంపెనీలు మాత్రం అరకొరే. ఉన్న కంపెనీలే విస్తరణ › 5వ పేజీలో

## ఏప్రిల్ 29 నుంచి ఎప్‌సెట్

- ఈసెట్, ఎడ్‌సెట్, లాసెట్, ఐసెట్ తేదీలూ ఖరారు
- షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

› 5

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹70 | 117 | 202 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 139 | 229 |

Conditions Apply
Issued in the interest of consumers

